ప్రజాశక్తి

సోమవారం 21 నవంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నిషేధిత జాబితా నుంచి..
1500 ఎకరాలు తొలగింపు

బాపట్ల కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో షరతులతో నిషేధిత జాబితాలో ఉన్న 1500 ఎకరాలను తొలగించి.. వెయ్యి మంది రైతులకు శాశ్వత భూ హక్కులు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదివారం తెలిపారు. 1954 సంవత్సరానికి ముందు షరతులతో ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలను నిషేధిత జాబితాలోకి చేర్చడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఈ భూములన్నీ నిషేధిత జాబితాలోనే ఉన్నాయన్నారు. దీంతో రైతులు ఈ భూములను విక్రయించుకునే వీలులేకపోయిందని తెలిపారు. నిషేధిత భూములపై ఉన్న షరతులను తొలగిస్తూ రాష్ట ప్రభుత్వం సిసిఎల్ఏ ద్వారా జీవో నెంబరు 507ను సెప్టెంబరులో విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బాపట్ల జిల్లాలోని 25 మండలాల్లో షరతులున్న భూములపై రెవెన్యూ యంత్రాగం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. సమగ్ర పరిశీలన, విచారణ అనంతరం వెయ్యి సర్వే నెంబర్లలోని ▶ 2లో

బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి, దగ్గుబాటి వెంకటేశ్వరావు

ముగిసిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ▶ 8లో

పేదల గూడు..పూర్తయ్యేదెప్పుడు?

- ముందుకు సాగని జగనన్న గృహాలు
- ఇప్పటివరకూ పూర్తయిన ఇళ్లు 14,334..
- ఇంకా మొదలుపెట్టనివి 6,412

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

డిసెంబర్ నాటికి జగనన్న ఇళ్లు పూర్తి చేసి.. గృహ ప్రవేశాలు చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ గృహనిర్మాణశాఖ అధికారులను ఇటీవల ఆదేశించారు. గృహనిర్మాణ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఇళ్లు పూర్తి చేయించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అనేకమందికి ఉన్నతాధికారుల నుంచి నోటీసులు కూడా వెళ్లాయి. అయితే ఇళ్లు తీసుకున్న లబ్ధిదారులు మొదట పునాదికే రూ.లక్షకు పైగా వెచ్చించాల్సి వస్తోంది. మొత్తం ఇంటికి ప్రభుత్వం మాత్రం రూ.1.75 లక్షలు ఇస్తోంది. వీటిని కూడా దశలవారీగా కేటాయిస్తారు. రుణాలు కొంత ఇప్పించినా మొత్తం కూడా రూ.2 లక్షలకు మించడం లేదు.

ప్రస్తుతం ప్రభుత్వం కేటాయించిన సెంటుభూమి లోనూ ఆ చిన్న ఇల్లు కట్టాలన్నా ప్రస్తుత ధరల ప్రకారం రూ.ఐదు లక్షలకు పైగా అవుతోంది. ఈ పరిస్థితుల్లో అధికారులు ఎంత ప్రయాసలు పడ్డా కట్టుకునే వాడి చేతిలో డబ్బులు కావాలి. అప్పోసప్పో తెచ్చు కోగలిగినోళ్లు మొదలుపెట్టారు. ఆ ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. అంతా పూర్తయినట్లు చెప్పిన కొన్ని ఇళ్లను కూడా పరిశీలిస్తే పూర్తిగా మాత్రం కాలేదంటున్నారు. శ్లాబులు వేసిన వాటిని పూర్తయిన జాబితాలో వేశారు. ప్లాస్టింగ్ చేయకపోయినా పూర్తయినట్లే.. అన్ని రకాల నిర్మాణ సామాగ్రి ధరలు పెరగడంతో జగనన్న ఇళ్ల నిర్మాణం ముందుకు సాగడం లేదు. జిల్లాలో 85,973 ఇళ్లు మంజూరు చేయగా కోర్టు కారణాలతో 18,739 ఇళ్లను నిలిపేశారు. ఒంగోలు ఇళ్లస్థలాలు కూడా కోర్టు కేసుతో నిలిచిపోయాయి. 67,234 ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించారు. మంజూరు ఉత్తర్వులు కూడా ఇచ్చారు. వ్యయప్రయాసలు పడితే ఇప్పటివరకూ 14,334 ఇళ్లు పూర్తయినట్లు గృహనిర్మాణశాఖ అధికారుల నివేదికల్లో స్పష్టమవుతోంది. 46,488 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. ఇవి ఎప్పటికి పూర్తవుతాయో చూడాలి. ఇంకా మొదలుపెట్టని నిరుపేదలు ఉన్నారు. కనీసం పునాదులకు కూడా డబ్బుల్లేక వదిలేశారు. ఇలాంటివి 6,412 ఇళ్లు ఉన్నాయి. వీరికి గృహనిర్మాణ శాఖ అధికారులు అన్ని రకాలుగా హెచ్చరికలు చేశారు. కట్టుకోకుంటే రద్దుచేస్తామని బెదిరించారు. అయినా వీరి పరిస్థితి దయనీయంగా ఉన్నందునే మొదలు పెట్టలేదు. ప్రభుత్వమే ఇలాంటి పేదలకు ఇల్లు కట్టించి ఇవ్వాలి. రోజువారీ కూలిపనులు చేసుకుంటే జీవనం సాగుతోంది. అలాంటిది ఇంటికి కనీసం రూ.లక్ష ఉంటేనే మొదలుపెట్టాల్సి ఉంటుంది. ముందుగానే అన్నీ సమకూర్చుకుని పనులు మొదలుపెట్టాలి. గృహనిర్మాణశాఖ నుంచి కేవలం సిమెంటు మాత్రమే ఇస్తారు. ఇసుక ట్రక్కు రూ.6 వేలు ఉంది. దీని ధర పెరగడం వల్లనే ఇతర వస్తువులు పెరిగాయి. సిమెంటు బస్తా రూ.400కు చేరింది. సిమెంటు కంపెనీలు సిండికేట్‌గా మారి ధరలు పెంచాయి. ఇనుము టన్ను రూ.65 వేల వరకూ ఉంది. ఇటీవలే రూ.90 వేల వరకూ చేరి.. మళ్లీ తగ్గింది. రోజువారీ కూలి రేట్లు కూడా పెరిగాయి. ఈ మార్పులు, పరిణామాలన్నీ చిన్న ఇల్లు కట్టుకునే పేదవాడిపైనే ప్రభావం చూపాయి. మూలాలను వదిలేసి పైపైన సమస్యలపై ఎంత సమీక్షలు చేసినా ఫలితం లేదు. అసలు కట్టుకోలేని పేదలకు గృహనిర్మాణశాఖ ద్వారానే నిర్మాణం చేపట్టి పూర్తి చేసి ఇవ్వాలి. ఇప్పుడు పూర్తిచేసినట్లు చూపిన ఇళ్ల సంఖ్య కూడా వాస్తవికతకు దగ్గరగా లేదు. శ్లాబులు వేశాక పూర్తయినట్లు నివేదికల్లో చూపుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు పేదలకు మంజూరు చేసిన ఇళ్లపై దృష్టి సారించాల్సి ఉంది. పూర్తి చేసి వాటిల్లో చేరేలా మార్గాలు అన్వేషించాల్సిన అవసరం ఉంది.

విద్యుత్ స్మార్ట్‌మీటర్లు..
రైతుల పాలిట ఉరితాళ్లు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపు

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు రైతుల పాలిట ఉరి తాళ్లుగా మారనున్నాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో వ్యవసాయ బోర్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపుకు వ్యతిరేకంగా సిపిఐ జిల్లా సమితి, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశానికి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ వ్యవసాయ బోర్లకు విద్యుత్ మీటర్ల బిగింపును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఉద్యమం దెబ్బకి తెలుగుదేశం పార్టీ, ఆ తర్వాత వచ్చిన రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు, ఉచిత విద్యుత్ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు సాహసించలేదన్నారు. విద్యుత్ సంస్కరణలు ప్రవేశపెట్టేటప్పుడు రైతులు, రైతు నాయకులు, మేధావులు, ప్రజలతో చర్చించకుండా ఏకపక్షంగా కేవలం కార్పొరేషన్ లాభాల కోసమే తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ బోర్లకు విద్యుత్ స్మార్ట్‌మీటర్లు బిగించటాన్ని సిపిఎం వ్యతిరేకిస్తోందన్నారు. జిల్లా అంతటా కేవలం విద్యుత్ ఆధారిత మోటార్లపై వ్యవసాయం సాగుతోందన్నారు. సాగర్ జలాలు ప్రవహించే ప్రాంతంలో కూడా విద్యుత్ ఆధారికంగానే వ్యవసాయం ముందుకు నడుస్తోందన్నారు. కొత్త విద్యుత్ సంస్కరణలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా అభివద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలను ఈ పాటికే చాలా రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. వీటిని నిర్బంధంగా అమలు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని తెలిపారు. వీటిని రైతాంగం జాగ్రత్తగా గమనించి విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు సహకరించి ముందుకు రావాలన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు, ఏపీ కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు ఎస్.లలితకుమారి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నాగరాజు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కొంగర నరసింహం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావు, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్.చౌదరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగేంద్ర, లక్ష్మారెడ్డి, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

జ్ఞానార్జనకు వేదికలు గ్రంథాలయాలు

- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్
- ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జ్ఞానాన్ని ఆర్జించడానికి గ్రంథాలయాలు చక్కని వేదికలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. జ్ఞానాన్ని పెంచుకున్న వారే నేటి సమాజంలో శక్తిమంతులని పేర్కొన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి సురేష్ మాట్లాడుతూ నేటి రీడర్లే రేపటి సమాజ లీడర్లు అని వ్యాఖ్యానించారు. పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆస్తులు, పదవులు అశాశ్వతమని, మనం పెంచుకున్న జ్ఞానమే ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ బిడ్డలను విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు పంపించాలని సూచించారు. విద్యార్థులలో పఠనాసక్తిని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 'వియ్ లవ్ రీడింగ్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని గుర్తు చేశారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని తెలిపారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గ్రామస్థాయిలో డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తుండడమే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఆర్.వెంకట సుశీల, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కోటేశ్వరి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పద్మశాలీయులు ఐక్యం కావాలి

కర్నూల్ ఎంపీ సంజీవ కుమార్

ప్రజాశక్తి- కొత్తపట్నం

పద్మశాలీయులు ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా శక్తివంతులు కావాలని కర్నూలు ఎంపీ సంజీవ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని ఈతముక్కల గ్రామంలో జిల్లా పద్మశాలీయ సంఘం జిల్లా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం మరియు కార్తీక వన సమారాధన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ కుమార్ పాల్గొని మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ లో పద్మశాలిలకు నాలుగు కార్పొరేషన్లు సాధించుకోగలినట్లు తెలిపారు. డీజీ కెఆర్ఎం. కిషోర్ కుమార్ మాట్లాడుతూ నేతన్నలు ఐక్యతతో తమ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ అసెంబ్లీలో పద్మశాలీయలకు సంబంధించిన ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోవడం బాధాకరంగా ఉందదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీయుల సంఘం అధ్యక్షులు గోలి తిరుపతిరావు,ఆప్కో చైర్మన్ చల్లపల్లి మోహన్ రావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి,అవ్వారు ముసలయ్య ,ఎంపిటిసి రుక్మిణి, గుద్దంటి లక్ష్మీనారాయణ, వెంకటసుబ్బారావు, హరిగోపల శ్రీరామూర్తి, గోలి పద్మజ, అడిగోప్పల లక్ష్మీనారాయణ, రంగనాయకులు, జగదీష్ ,నాగేశ్వరరావు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల మహాసభను జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-వెలిగండ్ల

డిశంబర్ 11న నిర్వహిస్తున్న సిఐటియు మండల మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి కోరారు. స్థానిక నారాయణస్వామి కాంప్లెక్స్‌లో సిఐటియు మండల అధ్యక్షుడు డోలా తిరుపతయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని పోరాటాల ఫలితంగా కార్మికులు, ఉద్యోగులు కొన్ని హక్కులు సాధించుకున్నట్లు తెలిపారు. అసంఘటితరంగా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. . భవిష్యత్తులోఉధృతంగా పోరాటాలు చేసేందుకు సిఐటియు బలపడాలని కోరారు. కార్మికుల అభ్యున్నతి కోసం పాటు పడడేందుకు ఈ మహాసభలకు కార్మిక వర్గం, ఉద్యోగులు తమ వంతు సహాయ సహకారాలు అందించా లన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఏసురత్నం, రామలింగయ్య, నాయబ్ రసూల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

నిషేధిత జాబితా నుంచి..

1500 ఎకరాలు తొలగింపు

(మొదటిపేజీ తరువాయి)

భూములను ప్రత్యేకంగా గుర్తిం చారన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా ఆ సర్వే నెంబర్లలోని 1500 ఎకరాలను సెక్షన్ 22ఎ ఆఫ్ రిజిస్ట్రేషన్ చట్టం 1908 నుంచి పూర్తిగా తొలగిం చారన్నారు. దీంతో జిల్లాలో వెయ్యి మంది రైతులు లబ్ధిపొందారని పేర్కొన్నారు. నిషేధిత జాబితా నుంచి తొలగింపబడిన రైతులు ఇప్పటి నుంచి భూక్రయ విక్రయాలు చేసుకునే వెసులుబాటు కల్పించామని కలెక్టర్ తెలియజేశారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

చీమకుర్తి : విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ చల్లా అంకులు, జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ జవహర్,లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చలువాది బదరీ నారాయణ తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి చలువాది రమేష్, గ్రంథ పాలకుడు సత్యనారాయణ, ఉపాధ్యా యులు వెంకటేశ్వర్లు, ప్రతాప్, శ్రీనివాస రావు, పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకు రాలు పి. నాగరజని, సర్పంచి దేవరకొండ జయమ్మ, పంచాయతీ ఇఒ శ్రీరామ్మూర్తి, గహనిర్మాణ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ విజయకుమార్ పాల్గొన్నారు. **మద్దిపాడు :** వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో గ్రంథ పాలకులు వసుంధరా దేవి, బి.శేఖర్, వడ్లమూడి రోహిణి, విశ్రాంత హెచ్ఎం ఉష, విశ్రాంతి గ్రంథపాలకుడు నరసింహా రావు కాకుమాను సుబ్బారావు, సత్యనారాయణ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **కొత్తపట్నం :** వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో గ్రంథపాలకుడు అజయ్ బాబు, ఎంపిటిసి వెంకట్రావు, సొసైటీ మాజీ ప్రెసిడెంట్ శ్రీరాములు రెడ్డి పిన్ని యానాది తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITATION AT ONGOLE

Dispute No.88/2022

BETWEEN:
M/s Vageesa Chit Funds Private Limited, GIDDALUR, Branch, Rep.by its (Foreman) ...DISPUTANT

Vs

1. Manchikanti Vasavi
W/o M.RangasubbaRayudu,
aged about 38 Years, H.No. 6-41,
Nakkavari street, Besthavaripeta village and Mandal, Prakasam (dist)
3. Manchikanti RangasubbaRayudu
S/o SubbaRayudu, aged about 44 years,
H.No. 6-41, Nakkavari street,
Besthavaripeta village and Mandal,
Prakasam (dist) ...OPPONENTS

NOTICE

Please take notice that the Plaintiff instituted the above suit for Recovery of a sum of Rs. 4.27,217-00/- with subsequent interest and costs and the matter stands posted to at time 10:00 A.M for your appearance on the day you may appear personally before the Honourable Duputy Registrar of Chits, ONGOLE. at 10:A.M Failing which the suit will be heard and determined in your absence Exparte As per law

ON ORDER OF DUPUTY REGISTRAR OF CHITS AT ONGOLE

వేలం ప్రకటన

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

EP 84/2017 OS 95/2009

కిలారు యోగయ్య (died) his LRs
కిలారు కాశయ్య వగైరా ...DHRs

Vs

తొమ్మంద్రు అనంత మల్లికార్జునరావు ...JDR

పై నెంబరు ఇ.పిలోని డిహెచ్ఆర్. ఇ.పి బాకీని రాబట్టుకొను నిమిత్తం జెడిఆర్ తాలూకు క్రింద ఇపి షెడ్యూలు ఆస్తిని వేలం నిమిత్తం ఇపిని దాఖలు చేసియున్నాడు. కావున క్రింది ఇ.పి షెడ్యూలు ఆస్తిని పై కోర్టులో 13-12-2022వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల బహిరంగముగా వేలం వేయబడును. కావలసినవారు వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. వేలం షరతులు వర్తిస్తాయి.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రారు ఇలాఖా మిరియంపల్లి గ్రామ సర్వే నెంబరు 310/3లోని ఎ॥ 1.75 సెంట్లకు హద్దులు:
ఉత్తరం: తొమ్మంద్రు అనంతక్రిష్ణమూర్తి భూమి,
దక్షిణం: బొల్లేపల్లి చెంచునాగులు భూమి
తూర్పు: అంగిరేకుల వెంకటయ్య
పడమర: బొందలపాటి శ్యాంసన్
డిహెచ్ఆర్ వ్యాల్యూ **రూ. 20,000/-**
అమీన వ్యాల్యూ **రూ. 1,00,000/-**

(కోర్టు వారి అనుమతితో)

వేలం వాయిదా తేదీ: 13-12-2022
ఫర్దర్ హియరింగ్ తేదీ: 20-12-2022

మధిరె మల్లికార్జునరెడ్డి
డిహెచ్ఆర్స్ తరపు అద్వకేట్

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. నెం :597/2019,
ఓ.యస్. నెం : 271/2019

గుట్లపల్లి వెంకట రమణమ్మ ...వాది

ఎదిరి

కొనిదెల వెంకయ్య ...ప్రతివాది
టు, డి 2 మరియు ఆర్ 2,
కొనిదెల వెంకయ్య, తండ్రి కొండయ్య,
అయ్యపు రాజు పాలెం గ్రామం, మర్రిపూడి మండలం ప్రకాశం జిల్లా.

నోటీసు

వాది దావా షెడ్యూల్ భూముల గురించి పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తం దావా నెంబర్: 271/2019 పైవారి కోర్టులో దావా చేసి టెంపరరీ ఇంజక్షన్ నిమిత్తం ఐ.ఏ.597/2019 నెంబరున పిటిషన్ దాఖలు చేయగా రెండు వ్యాజ్యములలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం పై రెండు వ్యాజ్యములలో 01-12-2022వ తేదికి వాయిదావేసి ఉన్నారు. కాన సదరు తేదీన ఉదయం గం 10:30 ని.లకు మీరు స్వయముగా కాని, లాయర్ ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై నెంబరు రెండు వ్యాజ్యములలో మీ అభ్యంతరములు తెలుపు కొనవలెను. లేని యెడల పై నెంబర్ రెండు వ్యాజ్యములను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పొదిలి
తేది: 21-11-2022
వాయిదా తేదీ: 01-12-2022

ఇట్లు
ఉడుముల లక్ష్మి రెడ్డి, బి.ఏ., బి. యల్,
వాది తరుపు అద్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9440202059.

IN THE COURT OF THE MACT CUM XI ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD, TELANGANA

O.P. NO 2544 OF 2018

Between:
Bojja Anjamma & Another ....Petitioner

AND

Yadagiri Sanjeev & Others ....Respondents

To,
I. Yadagiri Sanjeev S/o Venkaiah,Age: 39 Yrs, Occ:Auto Driver,R/o. 8-174, Padamati Bazar, Dasri, Prakasham Dist, A.P R1
2. Thirumalasetti Ramesh Babu S/o Venkaiah Age: Major, Occ: Auto Owner, R/o. Khambalapadu (V), Podili (M), Prakasham Dist-A.P-523007 ....R2

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M. V Act.

Please take notice that the above O.P. stands posted to **28-11-2022** for your appearance, you are required to appear before Hon'ble Court at **10: 30** am on the above date either in person or through and advocate, failing which the matter will be decided exparte

// BY ORDER OF THE COURT//

C. SATISH KUMAR REDDY
ADVOCATE
Plot No: 36/1 # 3-125/36
Shanthinagar Colony, Uppal,
Hyderabad-39

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITATION AT ONGOLE

Dispute No.87/2022

BETWEEN:
M/s Vageesa Chit Funds Private Limited, GIDDALUR, Branch, Rep.by its (Foreman) ...DISPUTANT

Vs

1. Manchikanti Vasavi
W/o M.RangasubbaRayudu,
aged about 38 Years, H.No. 6-41,
Nakkavari street, Besthavaripeta village and Mandal, Prakasam (dist)
2. Manchikanti RangasubbaRayudu
S/o SubbaRayudu, aged about 44 years,
H.No. 6-41, Nakkavari street,
Besthavaripeta village and Mandal,
Prakasam (dist) ... OPPONENTS

NOTICE

Please take notice that the Plaintiff instituted the above suit for recovery of a sum of Rs. 4.21,250-00/- with subsequent interest and costs and the matter stands posted to at time 10:00 A.M for your appearance on the day you may appear personally before the Honourable Duputy Registrar of Chits, ONGOLE. at 10:A.M Failing which the suit will be heard and determined in your absence Exparte As per law

ON ORDER OF DUPUTY REGISTRAR OF CHITS AT ONGOLE

CPC ORDER 21, RULE 34 NOTICE

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

EP 155/2015 OS 23/2012

Thammaneni Audilakshmamma ...DHR

Vs

Naru Venkateswara Reddy (died) his LRs and others ...JDRs

To,
JDRs
4. Naru Venkata subbamma, aged 60 years, W/o lete Venkateswara Reddy
5. Thammaneni Kalavathi,
aged 37 years W/o Siva Reddy
6. Naru Ramana Reddy, aged 36 years
S/o late Venkateswara Reddy
7. Naru Srinivasa Reddy, aged 32 years
S/o late Venkateswara Reddy
All are hindus, agriculturists,
R/o Padamatipally, (vg) via Gajjalakonda
Markapur Mandal, Prakasam (Dist)

మీలో, 4వ వారికి భర్త, 5, 6, 7 వారలకు తండ్రి అయిన, నారు వెంకటేశ్వరరెడ్డి Specific Performance డిక్రీ మేరకు E.P షెడ్యూలు ఆస్తిని గూర్చి 2-7-2014 తేదీ లోపల Registered sale deed వ్రాసి ఇవ్వని కారణంచే పై నెంబరు E.P, DHR Registered sale deed execute చేసి ఇవ్వవలసినదిగా, పై నెంబరు E.Pని DHR దాఖలు చేసి యున్నాడు. అయితే E.P Pendingలో యుండగా సదరు నారు వెంకటేశ్వరరెడ్డి చనిపోయినందున ఆయన వారసులైన మీరు Registered sale deed execute చేసి ఇవ్వవలసి యున్నది. ఇందు విషయమై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ: 21-12-2022 ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 21-12-2022

వి.శ్రీనివాసరావు
మార్కాపురం
DHR తరపు అడ్వకేట్,
మార్కాపురం.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. నెం :599/2019,
ఓ.యస్. నెం : 272/2019

గుట్లపల్లి ఆది శేషయ్య ...వాది

ఎదిరి

కొనిదెల వెంకయ్య ...ప్రతివాది
టు, డి 2 మరియు ఆర్ 2,
కొనిదెల వెంకయ్య, తండ్రి కొండయ్య,
అయ్యపు రాజు పాలెం గ్రామం, మర్రిపూడి మండలం ప్రకాశం జిల్లా.

నోటీసు

వాది దావా షెడ్యూల్ భూముల గురించి పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తం దావా నెంబర్: 272/2019 పైవారి కోర్టులో దావా చేసి టెంపరరీ ఇంజక్షన్ నిమిత్తం ఐ.ఏ.599/2019 నెంబరున పిటిషన్ దాఖలు చేయగా రెండు వ్యాజ్యములలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం పై రెండు వ్యాజ్యములలో 06-12-2022వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. కాన సదరు తేదీన ఉదయం గం 10:30 ని.లకు మీరు స్వయముగా కాని, లాయర్ ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై నెంబరు రెండు వ్యాజ్యములలో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల పై నెంబర్ రెండు వ్యాజ్యములను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పొదిలి
తేది: 21-11-2022
వాయిదః తేదీ: 06-12-2022

ఇట్లు
ఉడుముల లక్ష్మి రెడ్డి, బి.ఏ., బి. యల్,
వాది తరుపు అద్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9440202059.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. నెం :514/2021,
ఓ.యస్. నెం : 206/2021

చీతిరాల నాగేశ్వర రావు ...వాది

ఎదిరి

పోకూరి వెంకట పతి ...ప్రతివాది
టు,
పోకూరి వెంకట పతి, తండ్రి గంగిరెడ్డి,
లింగారెడ్డి పల్లి గ్రామం,
హనుమంతుని పాడు మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

వాది పేరున మీరు రాయించి ఇచ్చిన ప్రాంసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం పైవారి కోర్టు నందు దావా దాఖలు చేసి ఉండి మీ స్థిరాస్తి జప్తి నిమిత్తం ఐ. ఏ.నెం :514/2021 వాది పిటిషన్ దాఖలు చేసి ఉండి పై రెండు వ్యాజ్యములలో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తేదీ: 30-11-2022వ తేదికి వాయిదావేసి ఉన్నారు. కాన సదరు తేదీన ఉదయం గం 10:30 ని.లకు మీరు స్వయముగా కానీ, లాయర్ ద్వారా కాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై వ్యాజ్యములలో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల పై నెంబరు వ్యాజ్యములను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పొదిలి
తేది: 21-11-2022
వాయిదా తేదీ: 30-11-2022

ఇట్లు
ఉడుముల లక్ష్మి రెడ్డి, బి.ఏ., బి. యల్,
వాది తరుపు అద్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9440202059.

శభాష్.. మెరైన్ పోలీస్

- సముద్రతీరంలో అక్కాచెల్లెళ్లను కాపాడిన వైనం
- సకాలంలో స్పందించి ప్రాథమిక చికిత్స
- రక్షక భటుల విధుల పట్ల పర్యాటకుల హర్షం

ప్రజాశక్తి-చీరాల

సముద్ర స్నానాలలో అలల తాకిడికి నీటిలో మునిగిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లి గల్లంతవుతున్న ఇద్దరు అక్కాచెల్లెళ్లను మెరైన్ పోలీసులు సకాలంలో స్పందించి కాపాడి రియల్ హీరోలు అనిపించుకున్నారు. ఈ ఘటన వేటపాలెం మండలం రామాపురం సీ బీచ్ వద్ద ఆదివారం జరిగింది. మెరైన్ ఎస్ఐలు సుబ్బారావు, వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు.. కార్తిక మాస సముద్ర స్నానాల సందర్భంగా గుంటూరు జిల్లా సంపత్ నగర్‌కు చెందిన కె భావన, కె రిషిత అనే అక్కాచెల్లెళ్లు ఇద్దరు ఆదివారం సెలవు దినం కావడంతో తండ్రి కె అనిల్, కుటుంబ సభ్యులతో కలసి సముద్ర స్నానాలు చేసేందుకు రామాపురం సముద్రతీరానికి చేరుకున్నారు. అయితే సముద్ర స్నానాలు చేసే సమయంలో అలల తాకిడి ఎక్కువుగా ఉండటంతో ఆ తాకిడి తట్టుకోలేక సముద్రంలో గల్లంతవబోయారు.

విషయం గమనించిన కుటుంబ సభ్యులు పెద్దగా కేకలు వేశారు. అయితే అదే ప్రాంతంలో కొత్తపట్నం మెరైన్ సీఐ శ్రీనివాసరావు పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తున్న మెరైన్ పోలీసులు పవన్, వెంకటేశ్వర్లు విషయం గమనించి వెంటనే స్పందించారు. సముద్రంలోకి వెళ్లి ఆపదలో ఉన్న అక్కాచెల్లెళ్లను బయటకు తీసుకువచ్చారు. అయితే ఆపాటికే అక్కాచెల్లెళ్లు ఇరువురూ సముద్రపు నీరు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ఈ నేపథ్యంలో వెంటనే స్పందించిన పోలీసులు యువతులు ఇద్దరికీ సిపిఆర్, ప్రాథమిక వైద్య సేవలు అందించి తాగిన నీటిని కక్కించి రక్షించారు. ప్రథమ చికిత్స అనంతరం కొద్దిసేపటికి అక్కాచెల్లెళ్లు ఇద్దరు కోలుకోవడంతో దగ్గరలోని హాస్పటల్‌కు తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగానే ఉంది. సకాలంలో స్పందించి అక్కాచెల్లెళ్ల నిండు ప్రాణాలు కాపాడిన మెరైన్ పోలీసులు పవన్, వెంకటేశ్వర్లు విధుల పట్ల అటు యువతుల కుటుంబ సభ్యులు, పర్యాటకులతోపాటు ఇటు పోలీసు అధికారులు సయితం అభినందించారు. దీంతో శభాష్ మెరైన్ పోలీసులు అంటూ స్థానికులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యువతిని రక్షించేందుకు సిపిఆర్ చేస్తున్న మెరైన్ పోలీసులు

యువతిని రక్షించి ఒడ్డుకు తీసుకొస్తున్న మెరైన్ పోలీసు

కంప్యూటర్ సర్టిఫికెట్ల ప్రదానం

ప్రజాశక్తి-కొల్లూరు

ఉచిత కంప్యూటర్ శిక్షణను పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవం ఆదివారం కొల్లూరు కాకతీయ కళ్యాణ మండపంలో జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత లక్ష్మి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వేములపల్లి రవికిరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ కనగాల మధుసూదన్ ప్రసాద్ మాట్లాడుతూ కొల్లూరు ఎస్ఇన్ఫో విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరే విధంగా కృషి చేస్తున్న సంస్థ డైరెక్టర్ సోమయ్యకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. ఉచిత కంప్యూటర్ శిక్షణ పత్రాలను అందజేయడానికి సహకరించిన వేములపల్లి రవికిరణ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆ సంస్థ డైరెక్టర్ పులివర్తి సోమయ్య అన్నారు. దాతల సహకారం ఉంటే ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దేందుకు తాను ముందు ఉంటానని అన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను వేములపల్లి రవికిరణ్ చేతుల మీదగా అందజేశారు. ముఖ్యఅతిథి వేములపల్లి రవి కిరణ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు వైస్ సర్పంచ్ దూళిపుడి కృష్ణ, పి ప్రకాష్, ఫోర్ ఫ్రంట్ డైరెక్టర్ నవీన్ పాల్, కొల్లూరు ప్రైవేట్ వైద్యశాల డాక్టర్ కృష్ణం రాజు, శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ కోసురు అప్పయ్య, వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ రాఘవరావు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను అందజేస్తున్న పారిశ్రామికవేత్త వేములపల్లి రవికిరణ్

రోడ్డు ప్రమాద బాధితులకు పోలీసుల అండ

ప్రజాశక్తి-రేపల్లె

రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన బాధిత కుటుంబాలకు పోలీస్‌శాఖ అండగా ఉంటుందని రేపల్లె సబ్ డివిజనల్ పోలీస్ అధికారి టి.మురళీకృష్ణ పేర్కొన్నారు. ఏటా నవంబరు నెలలో మూడో ఆదివారం ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రామాలయం పక్కన గల కళ్యాణ మండపంలో ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్స్, లారీ డ్రైవర్స్, ట్రావెల్ డ్రైవర్స్, రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా నుంచి రావాల్సిన రాయితీలు, పోలీస్‌శాఖ నుంచి అందాల్సిన పత్రాలు త్వరితగతిన అందేటట్లు చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. పోలీసుల కోసం కాకుండా మీ కోసం, మీ ప్రాణాలు కాపాడుకోవడం కోసం హెల్మెట్ పెట్టుకోవాలని కోరారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలని హితవు పలికారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలు పోలీసుల కోసం కాదని, ప్రజల కోసమే అని, ప్రాణాలు విలువైనవనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ లైసెన్స్ కలిగిన తర్వాతనే వాహనాలను నడపాలని ప్రత్యేకంగా సూచించారు. లైసెన్స్ లేని ఆటో డ్రైవర్స్ అంతా తమ వద్దకు వస్తే ఎమ్‌విఐతో మాట్లాడి స్పెషల్ డ్రైవ్ చేపట్టి అందరికీ లైసెన్స్ ఇప్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్ సీఐ విజయచంద్ర, శివశంకర్, కళ్యాణ్‌రాజు, సబ్ డివిజన్ ఎస్ఐలు, ఆర్టీసీ సూపర్‌వైజర్ సింగ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి మురళీకృష్ణ

రోశయ్య పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

సుదీర్ఘ కాల రాజకీయ వేత్త, నిస్వార్థ ప్రజా సేవకుడు 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని ఆర్యవైశ్య యువజన సంఘాల మాజీ అధ్యక్షులు తునుగుంట్ల సాయిబాబా ఆరోపించారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత ఆప్తుడుగా ఉన్న రోశయ్య మృతి చెందితే కనీసం చూడటానికి కూడా వెళ్లని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఒక సినీ హీరో మృతికి వెళ్ళటాన్ని తప్పుపట్టారు. రోశయ్య సొంత గ్రామం వేమూరులో స్మృతివనం ఏర్పాటుతో పాటు విగ్రహ నిర్మాణం కూడా చేపడతామని చెప్పిన నాయకులు ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఇది ఆర్యవైశ్యుల పట్ల జరుగుతున్న భంగపాటుగా గుర్తించాలని సూచించారు. ముఖ్యంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌కు కుర్చీని కేటాయించలేని ఈ ప్రభుత్వానికి వారిపట్ల ఉన్న నిర్లక్ష్య భావనను ఆర్యవైశ్యులు గమనించాలని కోరారు.

తూనుగుంట్ల సాయిబాబా

ఈతేరు గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ప్రభుత్వ సహకారంతో శాసన సభ్యులు కోన రఘుపతి ఆశీస్సులతో ఈతేరు గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ దమ్ము మార్తమ్మ అన్నారు. ఆదివారం ఆమె గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. ఏడాదిన్నర కాలంలో గ్రామంలో సచివాలయ భవనం నిర్మాణం పూర్తి చేశామన్నారు. నాడు నేడు ద్వారా రెండు పాఠశాలలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రం అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రూ.25 లక్షలతో ఆర్‌బికే నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రూ.20 లక్షల అంచనాతో గ్రామీణ ఆరోగ్య కేంద్రం నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిగింది. మరిన్ని రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభిస్తామన్నారు. గ్రామంలో చెరువును అభివృద్ధి చేసి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పేర్కొన్నారు. సైడ్ డ్రైన్ పనులకు ప్రతిపాదనలు పంపామని అన్నారు. ఎన్నికల హామీలు పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పని చేస్తామని అన్నారు.

దమ్ము మార్తమ్మ, ఈతేరు సర్పంచ్

ఐక్యత కోసమే వన మహోత్సవాలు

ప్రజాశక్తి-చీరాల

ఐకమత్యంతోనే సమస్యల పరిష్కారం జరుగు తుందని, సామాజిక వర్గాల ఐక్యత కోసమే కార్తీక మాస వన సమారాధన మహోత్సవ వేడుకలు నిర్వహించు కుంటున్నామని బీసీ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, 5వ వార్డు కౌన్సిలర్ సురగాని లక్ష్మి అన్నారు. ఆదివారం స్థానిక గౌడ సంఘ కళ్యాణ మండపంలో కౌడిన్య గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన సమారాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రకాష్‌రావు, వైసిపి నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కౌన్సిలర్ సూరగాని లక్ష్మి

గ్రామాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-సంతమాగులూరు

గురిజేపల్లి గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు గ్రామ సర్పంచి దమ్ము వెంకట రమణ శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలో వీధిలైట్ల మరమ్మతుల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, తాము సర్పంచిగా పదవి చేపట్టినప్పటి నుంచి గ్రామంలో, గ్రావెల్ రోడ్లు, నాలుగు శ్మశాన వాటికల అభివృద్ధి, వాటర్ పైపులైన్లు, తాగునీటి చెరువులో జంగిల్ పనులు చేపట్టి అభివృద్ధి చేశామన్నారు. అంతేగాక గ్రామంలో ఎలాంటి సమస్యలు వచ్చినా, ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నట్టు తెలిపారు.

వీధిలైట్లకు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచి

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలంలోని చిననందిపాడు-అడుసుమల్లి మధ్యలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంటూరు చికిత్స పొందుతున్న మల్లేశ్వరరావు(37) కోలుకోలేక మృతి చెందాడు. ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మల్లేశ్వరరావు పర్చూరు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మల్లేశ్వరరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి-మద్దిపాడు

మండలంలోని బసవన్నపాలెంలో గుర్తు తెలియని వ్యక్తులు వ్యక్తిపై దాడి చేసి మర్మాంగాలు కోసిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జగన్నాథం రమణయ్య కొంతకాలంగా గ్రామంలో బంధువుల వద్ద ఉంటున్నారు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రమణయ్యపై దాడి చేసి అతని మర్మాంగాలు కోసి వెళ్లారు. బంధువులు అతనిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపినట్లు బంధువులు చెప్పారు.

అక్రమంగా ఇసుక నిల్వ చేస్తే చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వలు చేస్తే కఠిన చర్యలు తప్పవని బాపట్ల సెబ్ ఇన్స్పెక్టర్ సుంకర శ్రీనివాసులు అన్నారు. ఆదివారం బాపట్ల మండలం వెస్ట్ బాపట్ల పంచాయతీ మహాత్మా జీ పురంలో నిల్వ ఉంచిన 150 టన్నుల ఇసుక దిబ్బను స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తాన్ని స్థానిక వీఆర్వోకు స్వాధీన పరచినట్లు పేర్కొన్నారు. కేసును బాపట్ల రూరల్ పోలీసులకు బదిలీ చేశామని తెలిపారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు అజ్మతుల్లా

జంక్ ఫుడ్ మానేయాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

నేటి యువత ఎక్కువ జంక్ ఫుడ్‌కు అలవాటుపడ్డారని బాపట్ల ఫుడ్ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జాన్‌వెస్లీ అన్నారు. ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో భాగంగా మండల పరిధిలోని బేతపూడి గ్రామంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ సందర్భంగా ఆరోగ్య జాగ్రత్తలపై విద్యార్థులు గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అజ్మతుల్లా, కళాశాల ఆచార్యులు విమలా బీర, ప్రీతి సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్

విద్యార్థులు ఇష్టంగా చదువుకోవాలి

ప్రజాశక్తి-అద్దంకి

విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్ అన్నారు. ఆదివారం ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బిసి బాలుర కళాశాలలో విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాదెండ్ల హరిబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులంతా ఉన్నత చదువుల కోసం ముందస్తుగా ప్రణాళిక నిర్ణయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిపి రమేష్ బాబు, ఏపీపీ కుసుమలత, న్యాయవాదులు ఎస్‌కెఎం రఫీ, వెంకట్రావు, న్యాయవాదుల గుమస్తాల సంఘం అధ్యక్షులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాల పుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: కోన

ప్రజాశక్తి-కర్లపాలెం

పేదల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ధ్యేయం అని బాపట్ల శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు. ఆదివారం కర్లపాలెం మండలం యెట్రావారిపాలెం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల పుస్తకాన్ని వైసిపి నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని అన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఇదేం ఖర్మ రా బాబు అనే కార్యక్రమం చంద్రబాబుకే వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీతారామరెడ్డి, జడ్పిటిసి వేణుగోపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాగిత బుల్లయ్య, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, నాయకులు మునగాల అయ్యప్పరెడ్డి, బెనర్జీ, హరిబాబు రెడ్డి, సత్తిరెడ్డి, ఏడుకొండలు నాగేశ్వర్‌రెడ్డి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు

ఈతేరులో ఓట్ల నమోదు

బాపట్ల రూరల్: ఈతేరు గ్రామంలోని పోలింగ్ బూత్ 5లో ఆదివారం ఓట్ల నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త ఓట్ల నమోదు, ఆధార్ అనుసంధానం, ఓటు బదిలీ, మృతి చెంది వారి వివరాల సేకరణ నిర్వహించారు. వీఆర్వో ఎన్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రంథాలయాలతో ఉన్నత స్థితి

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

గ్రంథాలయాలతో ఉన్నత స్థితికి చేరుకునే అవకాశం ఉందని బాపట్ల ఎంపిడిఒ రాధాకృష్ణ అన్నారు. నేటి విద్యార్థులు సెల్ ఫోన్‌లకు బానిసలుగా మారి పఠనాసక్తిని తగ్గించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాపట్ల శాఖ గ్రంథాలయంలో ఆదివారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల ఎంపిడిఒ ఏ రాధాకృష్ణ పాల్గొన్నారు. గ్రంథాలయాల వల్ల ఎంతోమంది ఉన్నత స్థితికి చేరుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి సాయిబాబా డ్రాయింగ్ మాస్టర్ జీవీ శ్రీధర్, ఉపాధ్యాయులు సాంబశివరావు, చీరాల వెంకటేశ్వరరెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారోత్సవాల సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగింది.

కర్లపాలెం: విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలని కర్లపాలెం సర్పంచ్ నక్క లలిత కుమారి అన్నారు. ఆదివారం కర్లపాలెం శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు ముగింపు వేడుకలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను, మెరిట్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం గ్రంథాలయ అధికారి టీవీ రమణమ్మ విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి

విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న కర్లపాలెం సర్పంచ్ నక్క లలిత కుమారి

మాధవి, కేవీ మహాలక్ష్మి, ఇందుమతి, కర్లపాలెం పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, గ్రామపెద్దలు ముదునూరి వెంకట కృష్ణంరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాంపట్నం: గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్‌బాబు అన్నారు. 55వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం నిజాంపట్నం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ నిజాంపట్నం సెక్రటరీ కాళ్లేపల్లి గౌరీశంకర్, గ్రంథాలయ అధికారి ఎన్ విజయలక్ష్మి, జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం సరళ, గ్రంథాలయ కమిటీ మెంబర్స్ షేక్ తాజుద్దీన్ కొల్లిపర నరసింహారావు, కొల్లిపర శ్రీనివాసరావు, హైస్కూల్ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ఆక్స్ఫర్డ్ స్కూల్, వికాస్ స్కూల్ టీచర్స్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా వాటిని వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి సూచించారు. స్థానిక మాటూరు రామారావు శాఖా గ్రంథాలయంలో ఆదివారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు, సుబ్బారావు, శివశంకర్, గేహర్ బేగం, లైబ్రేరియన్ కె సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

చీరాల: గ్రంథాలయాలు మనుషులను మహనీయులుగా తీర్చిదిద్దుతాయని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. ఆదివారం స్థానిక గ్రంథాలయ ఆవరణంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో మంచి కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే బలరాం, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఆర్డీఓ సరోజిని బహుమతులు అందజేశారు. గ్రంథపాలకురాలు దండమూడి ధనమ్మ, అన్నంరాజు సుబ్బారావు, బోనిగల జైసన్ బాబు, కౌన్సిలర్ సుబ్బయ్య, న్యూరాలజిస్ట్ క్రీస్తు దాస్, రీజినల్ ఎంప్లాయిమెంట్ అధికారి రాయుడు రవికుమార్, బత్తుల బ్రహ్మారెడ్డి, మునీరుల్లా ఖాన్, చుండూరి కృష్ణమూర్తి, జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి, సుబ్బరామయ్య పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

బాలల ఇక్కట్లు చూసి చలించిన దంపతులు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ప్రభుత్వ హాస్టల్‌లో చలి తీవ్రతకు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఆ దంపతులు చలించిపోయారు. తక్షణం హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు దుప్పట్లు కొనుగోలు చేసి ఆదివారం స్వయంగా విద్యార్థులకు పంపిణీ చేశారు. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని వలపర్ల గ్రామంలో ఉన్న బిసి హాస్టల్‌లో ఉంటూ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 45 మంది విద్యార్థులు రాత్రివేళ దుప్పట్లు కూడా లేకుండా చలికి వణుకుతూ నిద్రపోతున్నారని సోషల్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో కర్నూలు జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న మార్టూరుకు చెందిన కబీర్ బాషా, బల్లికురవ మండలం అంబడిపూడి జడ్పీ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నూర్జహాన్ దంపతులు స్పందించి స్వయంగా హాస్టల్‌ను సందర్శించారు. అక్కడ విద్యార్థుల పరిస్థితి చూసి చలించిపోయారు. అక్కడికక్కడే విద్యార్థులకు అవసరమైన దుప్పట్లను స్థానికంగా కొనుగోలు చేసి అందజేశారు. విద్యార్థులకు హాస్టల్‌లో దుప్పట్లు అందించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. కబీర్ బాషా నూర్జహాన్ దంపతులు హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు అందజేయడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

దుప్పట్ల పంపిణీ అనంతరం విద్యార్థులతో కబీర్‌బాషా, నూర్జహాన్ దంపతులు

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్

ప్రజాశక్తి-రేపల్లె

భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకు ఖర్చు చేయాలని, ప్రమాదాల్లో నష్టపోతున్న భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలని ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్ డిమాండ్ చేశారు. రేపల్లె సీఐటీయూ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు జొన్నలగడ్డ ధర్మరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బాపట్ల సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక పోరాటాల ద్వారా భవన నిర్మాణ సంక్షేమ బోర్డును సాధించుకొంటే రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులను పక్కకు మళ్లించి మోసం చేస్తున్నాడని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులు సెస్ మీద వచ్చే డబ్బులు కార్మికులు ప్రమాదాలు జరిగి కాళ్ళు, చేతులు విరిగి చనిపోతే వారి డబ్బులు వారికి ఇవ్వకుండా సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయటం ద్వారా కార్మికులు నష్టపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి లేకపోతే మార్చి బడ్జెట్ సమావేశాలు సందర్భంగా చల్లో విజయవాడ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్, రేపల్లె డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు జి గంగరాజు, కార్యదర్శి పి శివారెడ్డి, నగరం మండలం అధ్యక్షుడు ఏం చంద్రరావు, డివిజన్ నాయకులు ఏ శ్రీనివాసరావు, పి ఆంజనేయులు, ఖ్యారూల్లా ఖాన్, ఏం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకుడు మజుందార్

'శ్రీ కామాక్షి కేర్'లో అరుదైన చికిత్స

- యూరిన్ బ్లాడర్‌లో రాయిని తొలగించిన వైద్య బృందం
- ఆరోగ్యశ్రీ ద్వారా కిడ్నీ సంరక్షణ: డాక్టర్ తాడివలస దేవరాజు

ప్రజాశక్తి-చీరాల

శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వైద్య బృందం అరుదైన వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా అందించింది. వ్యక్తి యూరిన్ బ్లాడర్‌లో ఉన్న 54 ఎంఎం రాయిని వైద్యులు విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యశాల ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడారు. చీరాల రూరల్ ప్రాంతానికి చెందిన లక్ష్మీ తిరుపతమ్మ కిడ్నీలో రాళ్లు, మూత్ర సమస్యతో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్‌కు వచ్చారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజీవ్ రెడ్డి, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ ఎస్వీ కృష్ణారావు, డాక్టర్ పాల్ వైద్య బృందం కిడ్నీలో రాళ్లు, 54 ఎంఎం సైజ్ గల రాయి యూరిన్ బ్లాడర్‌లో ఉందని గుర్తించి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేసి ఆ రాయిని విజయవంతంగా తొలగించారని తెలిపారు. కిడ్నీలో రాళ్లకు, మూత్ర సమస్యలకు, కిడ్నీ పేషెంట్లకు డయాలసిస్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా చీరాలలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్‌లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా యూరాలజిస్ట్ డాక్టర్ ఎస్వీ కృష్ణారావు మాట్లాడుతూ కిడ్నీ జబ్బులను అశ్రద్ధ చేయకూడదని, ప్రతిరోజు మూడు నుంచి నాలుగు లీటర్ల మంచినీరు తీసుకోవాలని, ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు మొదటి దశలోని గుర్తించి వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ ముఖేష్‌రెడ్డి, అనస్తీషియన్ డాక్టర్ పాల్, జనరల్ మేనేజర్ తాడివలస సురేష్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యులు తొలగించిన 54 ఎంఎం రాయి

సమస్యల సుడిగుండంలో..

- యర్రగొండపాలెంలో పనులు లేక వలస పోతున్న కూలీలు
- తాగునీరు, వైద్యం కోసం అవస్థలు
- పట్టించుకోని అధికారులు

పనుల కోసం వలస వెళ్తున్న కూలీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు సమస్యలతో సతమత మవుతున్నారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన సమయంలో యర్రగొండపాలెంను ఎస్‌సి నియోజక వర్గంగా మార్పు చేశారు. అప్పటి నుంచి ఇక్కడ సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి.

దళితుల పరిస్థితి దయనీయం..

నియోజకవర్గంలోని పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, యర్రగొండపాలెం, పెద్దారవీడు మండలాల్లో దళితులు అధికంగా ఉన్నారు. వారికి ఉపాధి పనులు లేకపోవడంతో ఏడాదిలో ఎనిమిది నెలలు పాటు సుదూర ప్రాంతాలకు వలస పోతుంటారు. ఇంటి పట్టున నాలుగు నెలలు ఉండడమే గగనంగా మారింది.

అంతరించి పోతున్న చెంచు గిరిజనులు..

నియోజకవర్గ పరిధిలో 37 చెంచు గూడేల్లో చెంచు గిరిజనులు నివశిస్తున్నారు. వారి బాగోగులు పట్టించుకోవాల్సిన ఐటిడిఎ చేతులెత్తేసింది. ఫలితంగా భూములు సాగు చేసుకోలేక, మొండి గోడల్లో నివాసం ఉండలేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడో పాతికేళ్ల నాడు నిర్మించిన పక్కా గృహాలు కూలిపోయాయి. వారి భూముల్లో వేసిన బోర్లు పని చేయడం లేదు. మలేరియా, క్షయ, చర్మ వ్యాధులతో పండుటాకుల్లా రాలిపోతున్నారు.

మంచినీటి పథకాలు ఉన్నా ఒరిగిందేమి లేదు..

43 గ్రామాలకు తాగునీరు అందించేందుకు ముటుకుల సమ్మర్ స్టోరేజి ట్యాంకును ఏర్పాటు చేసినప్పటికీ ఆ నీరు పట్టుమని పది గ్రామాలకు కూడా రావడం లేదు. త్రిపురాంతకం మండలం నడిగడ్డ, లక్ష్మీపురం దగ్గర సాగర్ కాలువపై మంచినీటి పథకాలు ఏర్పాటు చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.

విద్యా, వైద్యం అంతంత మాత్రమే..

నియోజకవర్గ పరిధిలో దోర్నాల, యర్రగొండపాలెంలో డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. మిగతా చోట్ల ఇంటర్ లోపే. విద్యార్థులకు సరైన వసతులు కల్పించకపోవడం, కావాల్సినన్ని వసతి గృహాలు కల్పించకపోవడంతో గత్యంతరం లేక పదో తరగతితోనే చదువులు ఆపేస్తున్నారు. యర్రగొండపాలెంలోని నూతన వైద్యశాల నిర్మాణం గత ఐదేళ్లుగా ముందుకు సాగడం లేదు. దోర్నాలలో గిరిజనుల కోసం నిర్మించనున్న సూపర్ స్పెషాలిటీ వైద్యశాల నిర్మాణం నేటికీ ప్రారంభం కాలేదు. వైద్య సిబ్బంది అంతంత మాత్రంగానే ఉన్నారు.

ఒకే ఇంటిలో నాలుగు కుటుంబాలు..

రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంపిణీ చేయకపోవడంతో ఒకే ఇంటిలో మూడు, నాలుగు కుటుంబాలు తలదాచుకుంటున్నారు. మిల్లంపల్లి వద్ద జగనన్న కాలనీ ఏర్పాటు చేసినప్పటికీ అందులో 1,300 మందికి మాత్రమే పట్టాలిచ్చారు. వాస్తవానికి యర్రగొండపాలెం పట్టణంలో నాలుగు వేల మందికి ఇళ్ల స్థలాలు అవసరం.

ఊరిస్తున్న టి-5 కాలువ..

వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని తీగలేరు కాలువ ద్వారా పుల్లలచెరువు మండలంలో తాగు, సాగునీరు అందించేందుకు డిజైన్ సిద్ధం చేసుకున్న టి-5 కాలువ నిర్మాణం ఊరిస్తుంది. ఆ కాలువను నిర్మిస్తే పుల్లలచెరువు మండలంలోని ఏడు గ్రామాలుకు తాగు నీటితో పాటు 11,500 ఎకరాలకు సాగునీరు అందనుంది.

వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణమే ఏకైక మార్గం..

వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూరైతే తీగలేరు కాలువ ద్వారా 62 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. అందు కోసం వెలుగొండ ప్రాజెక్టు నుంచి దోర్నాల మీదుగా యర్రగొండపాలెం మండలానికి తీగలేరు కాలువ నిర్మాణం చేపట్టి సుమారు పది సంవత్సరాలు కావస్తోంది. అయితే సకాలంలో పనులు పూర్తి కాకపోవడంతో నిర్మించిన కాలువంతా పూడిపోయింది. సమస్యలతో సతమతబ మవుతున్న యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

కిషన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అరుదైన విద్యావేత్త కిషన్

వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ప్రాంత విద్యార్థులను కంప్యూటర్ విద్యలో తీర్చిదిద్ది గొప్ప భవిష్యత్తు ఇచ్చిన అరుదైన విద్యావేత్త పెనుబోతు కిషన్ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. విద్యావేత్త, శ్రీజి విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ పెనుబోతు కిషన్ వర్ధంతి సభ స్థానిక శ్రీనగర్ కాలనీలోని డాక్టర్ మల్లవరపు రాజేశ్వరరావు భవనంలో ఆదివారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ విద్యావంతుల వేదిక, అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ సీనియర్ లెక్చరర్ కందిమళ్ల పూర్ణచంద్రరావు, ఒంగోలు ఎబిఎం డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ టిఎస్సెస్. సింగ్, విశ్రాంత విద్యాశాఖ సంయుక్త సంచాలకులు టి. గోపాల్ రెడ్డి. గీతం డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మన్నం నరసింహా రావు, వివిఆర్ డిగ్రీ కళాశాల చైర్మన్ వడ్లమూడి వెంకట్రావు, మేధావుల వేదిక ప్రతినిధి బోడపాటి సుబ్బారావు, శ్రీజీ విద్యాసంస్థల మాజీ ప్రిన్సిపల్ పెనుబోతు అజిత్, డాక్టర్ నూకతోటి రవికుమార్, శింగరాయకొండలోని పిఎన్‌సిఎ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, జూపిటర్ హైస్కూల్ ప్రిన్సిపల్ వంశీకష్ణ, విద్యావంతుల వేదిక అధ్యక్షుడు దారా మోహన్ రావు, కార్యదర్శి జాన్ సామ్యూల్, కోశాధికారి ఎ,బ్రహ్మయ్య, కార్యవర్గ సభ్యులు సాల్మన్ నల్లగట్ల, వెంకటరావు, సీనియర్ అధ్యాపకులు క్రిస్టఫర్, రఘురాం, ఆర్కే, సాయి రాజేష్, నల్లూరి అంజయ్య పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత

చీమకుర్తి : ముస్లిము సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్ష కార్యదర్శులుగా షేక్ ముజముల్ రహమాన్ ,షేక్ షాహిద్‌ఉల్లా నియమితులయ్యారు. సంఘం కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన కమిటీకిఇ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ ఖాదర్‌బాషా, జిల్లా అధ్యక్షుడు షేక్ రఫీ నియామక పత్రాలు అందజేశారు.

వీధుల్లో అయ్యప్ప స్వామి నగరోత్సవం

వైభవంగా 'అయ్యప్ప' నగరోత్సవం

ఒంగోలుకలెక్టరేట్ : కొప్పోలు గ్రామంలోని భీమేశ్వరస్వామి దేవస్థానంలో నున్న అయ్యప్పస్వామి నగరోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని ప్రత్యేక అలంకరించి పుర వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శింగమనేని ఆంజనేయులు, బత్తుల. అంజిరెడ్డి, యాదాల పవన్‌కుమార్, లింగా అంజనేయులు, అయ్యప్ప, శివ, భవాని మాలధారణ దారులు పాల్గొన్నారు.

30 మంది రక్తదానం

కొమరోలు : కొమరోలులోని ప్రగతి జూనియర్ కళాశాలలో మేమున్నాం సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని కొమరోలు ఎస్‌ఐ సుబ్బరాజు, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చైతన్య దీపక్ ప్రారంభించారు. . ఈ సందర్భంగా 30 మంది రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి మేమున్నాం సేవాసమితి సభ్యుడు చల్లా అశోక్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేమున్నాం సేవా సమితి సభ్యులు, విలేజ్ ఫోర్స్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

436 మందికి వైద్యపరీక్షలు

వెలిగండ్ల : మండల కేంద్రమైన వెలిగండ్లలో మధర్‌థెరిస్సా ఫస్ట్‌ఎయిడ్ క్లీనిక్ ఆర్‌ఎంపి వైద్యుడు డాక్టర్ స్వామి ఆధ్వర్యంలో మల్లిస్పెషాలిటీ వైద్యులు డాక్టర్ పి.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ పి.గాయత్రి సహకారంతో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మోకాళ్ళ నొప్పులు, కాళ్లు వంకర, ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న 436 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

దళితవాడలను అభివృద్ధి చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-కొండపి

దళితవాడలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేసుపోగు మోజస్ తెలిపారు. కెవిపిఎస్ మండల 3వ మహాసభ పెరిదేపిలోని ముప్పరాజు శేషయ్య విజ్ఞాన కేంద్రంలో కె.మల్లికార్జున అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోజస్ మాట్లాడుతూ దళిత వాడలు అభివృద్ధి చెందక పోవడానికి పాలకుల విధానాలే కారణమని తెలిపారు.నేటికీ కులవివక్ష, , దాడులు, హత్యలు అత్యాచారాలు కొనసాగటం దుర్మార్గమన్నారు. అనంతరం కెవిపిఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా కాలే మల్లికార్జునరావు, అధ్యక్షుడిగా కొమ్ము బ్రహ్మయ్య, సహాయ కార్యదర్శులుగా లక్కెపోగు నాని, అంగలకుర్తి సూరిబాబు, ఉపాధ్యక్షుడిగా రెబ్బవరపు కోటేశ్వరరావు, కమిటీ సభ్యులుగా మల్లెల బాబూరావు, లక్కెపోగు సాల్మన్‌రాజు, మల్లెల ప్రభాకర్, దంతం ఏసోబు, అంగలకుర్తి బన్ని, చింతగుంట్ల ఆరోహన, లక్కెపోగు ఆనందరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ఎ.బ్రహ్మయ్య, సిఐటియు మండల నాయకుడు జి.వందనం, రైతు సంఘం మండల నాయకుడు గుమ్మళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొమ్ము బ్రహ్మయ్య | కాలే మల్లిఖార్జునరావు

విద్యార్థులకు పెన్నులు పంపిణీ

కొమరోలు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థులు వివిధ అంశాల్లో ప్రతిభ కరపరించారు. వారికి ప్రభుత్వ జూనియర్ కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు అబ్బూరి అల్లూరయ్య ఆధ్వర్యంలో పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడుఎన్.అశ్వని కుమార్, ఉపాధ్యాయులు జి.నిర్మల్ కుమారి, ఎ.విశ్వరూపం, కె.నిర్మల్ కుమార్, ఎ.శ్రీకష్ణ, కె.రహమత్ ,తెలుగు పండితుడు ఎం.రమేష్ బాబు, హిందీ ఉపాధ్యాయురాలు టి. విజయనిర్మల,యోగా టీచర్ బి. ఈశ్వర్‌కుమార్ పాల్గొన్నారు.

'మద్దాళి'కి స్ఫూర్తి సేవారత్న పురష్కారం

ప్రజాశక్తి-చీమకుర్తి

అభయ కళారాధన అధ్యక్షుడు మద్దాళి మాధవరావు పింగళి వెంకయ్య స్ఫూర్తిసేవారత్న స్మారక పురస్కారాన్ని అందుకున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ఒంగోలు క్లావ్‌పేటలో లిటిల్ చాంప్స్ అకాడమీ మరియు ఏపూరి బ్రదర్స్‌గుడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాధవరావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.గత పాతికేళ్ళుగా వివిధ రంగాలలో మాధవరావు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పింగళి వెంకయ్య మనుమడు పింగళి పరుశురామ్, డిప్యూటీ డిఇఒ సోమ సుబ్బారావు, లిటిల్ చాంప్స్ నిర్వాహకులు బుచ్చేశ్వరరావు, ఏపూరి ట్రస్టు నిర్వాహకులు ఏపూరి బాబూరావు, కొలకలూరి రవిబాబు, జాజుల మాధవి పాల్గొన్నారు.

పురష్కారం అందుకుంటున్న మద్దాళి మాధవరావు

పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచి

పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కొమరోలు

మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలో జెజెఎం పైపులైన్ నిర్మాణానికి రాజుపాలెం సర్పంచి షేక్ పటేల్ పీరా ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుపాలెం పంచాయతీకి రూ.22 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఆ నిధులతో రాజుపాలెంలో రూ.10లక్షలు, ఇదే పంచాయతీ పరిధిలోని పొట్టిరెడ్డిపల్లెలో రూ.12 లక్షల రూపాయలతో పైపు లైన్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పైపులైన్ల నిర్మాణం పూర్తయితే ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి తాగునీటిని సరఫరా చేయనున్నటఉల ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోడి రాఘవరెడ్డి, రంగస్వామి, జక్కన్న, యర్రేశి పాండు, కొండా కాశిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ కాసిం సాహెబ్ పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతిగడపలో సంతోషం

మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి

పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రతి గడపలో సంతోషం వెల్లి విరియాలనే ఉద్దేశ్యంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు ప్రవేశపెట్టారని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మార్కాపురం మున్సిపాలిటీలోని 14వ వార్డులో గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ తిరిగి ప్రజలకు సంక్షేమపథకాల తీరునుగురించి అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందనివారు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. గతంలో లాగా కాళ్ల అరిగేలా అధికారుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముందుకే పథకాలు అందేలా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సులభతరం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ 1వ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, మున్సిపల్ 2వ వైస్ చైర్మన్ చాతరాజుపల్లి, వార్డు కౌన్సిలర్ బుర్రి ఎల్లమ్మ , అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు నాగఅరుణ, బుశెట్టి నాగేశ్వరరావు, దూదేకుల ప్రసాద్, చాటకొండ చంద్రశేఖర్, కొత్త కష్ణ, కశ్శెట్టి నగేష్‌కుమార్, షేక్ నాసర్ వలి, షేక్ చిన్న షెక్షావలి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, సయ్యద్ ఆబిదా మయూరి ఖాశిం, వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషగిరిరావు, వైసిపి నాయకులు కరీంబాష, ఉత్తమ్‌కుమార్, మునిసిపల్ కమిషనర్ బిఎస్.గిరికుమార్, డిఇ షేక్ సుభాని, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కనీసవేతనం రూ.26 వేలు చెల్లించాలి

ఆశావర్కర్స్‌యూనియన్ జిల్లా కార్యదర్శి పి కల్పన

మాట్లాడుతున్న ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కల్పన

ప్రజాశక్తి-కనిగిరి

సిఐటియు మండల కమిటీ సమావేశం స్థానిక సుందరయ్య భవనంలో ఎస్‌కె ఖాదర్‌వలి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈసమావేశానికి హాజరైన ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి కల్పన మాట్లాడుతూ ఆశావర్కర్స్‌కు కనీసవేతనం రూ 26వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిటైర్డ్‌మెంట్ బెన్‌ఫిట్స్ కల్పించాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, సాధారణ సెలవులుతోపాటు ప్రసూతి సెలవులు 6నెలలు కల్పించాలని ఆమె కోరారు. రూ 10లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. డిసెంబర్ 4న కనిగిరిలో జరిగే ఆశావర్కర్స్‌యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు పిసి కేశవరావు, నాయకులు ఎస్‌కె ఖాశింవలి, దేవయ్య, సిహెచ్ ప్రసాద్, రవి, కొండమ్మ, పద్మ, ఎస్తేరమ్మ, కృష్ణారెడ్డి, మాల్యాద్రి, పిచ్చయ్య, కొండలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రభుత్వాలు విఫలం : కెవిపిఎస్

మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వి.మోజెస్

ప్రజాశక్తి- జరుగుమల్లి

దళిత వాడల అభివృద్ధిలో ప్రభుత్వాలు విఫలమైనట్లు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వి.మోజెస్ తెలిపారు. కెవిపిఎస్ మండల మహాసభ జి.అంకయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోజెస్ మాట్లాడుతూ దళిత వాడలు అభివృద్ధి చెందక పోవటం పాలకుల విధానాలే కారణమన్నారు. నేటికీ కుల వివక్ష, అంటరాని తనం, దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేస్తే రిజర్వేషన్లను ఎత్తి వేసే ప్రమాదముందన్నారు. దళితవాడలలో మౌళిక సదుపాయాలు కల్పించి, వాటిని అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా జి.సుబ్బారావు, కో కన్వీనర్‌గా కె.దత్తు, సభ్యులుగా జి.సాల్మాన్, పి.అంజయ్య. జి. అంకయ్య, పి. బంగారు, కె.సురేంద్ర, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు టి. రామారావు, కె. బ్రహ్మయ్య, తన్నీరు సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ భారత్

పిహెచ్‌సిలో పిచ్చి చెట్లు తొలగించి శుభ్రపరిచిన దశ్యం

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలను ఆదివారం ఆరోగ్యకేంద్ర సిబ్బంది తొలగించారు. గత కొంత కాలంగా పిహెచ్‌సి ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి మురుగునీరు నిల్వ చేరడానికి కారణ మయ్యాయి. దీంతో ఆరోగ్య కేంద్రం పరిసరాలు దుర్గంధం వెదజల్లుతోంది. ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూంటారు. ఈనేపథ్యం లో హాస్పటల్‌కి వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగులు సిబ్బంది పనితీరుపై పెదవివిరుస్తూ ఉండేవారు. దీంతో పిహెచ్‌సి సెంటర్ ఆవరణలోని పిచ్చిమొక్కలు తొలగించి, ఆరోగ్యకేంద్ర ఆవరణను పరిశుభ్రంగా తయారు చేశారు. వైద్యాధికారులు ఇతరులకు సూచనలు ఇవ్వడమే కాదు. తమ కార్యాలయాన్ని శుభ్రపరచుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కుందురు దంపతుల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-తర్లుపాడు

కార్తీక మాసం సందర్భంగా మండలంలోని కేతగుడిపి గ్రామంలోని కేతనాధరేశ్వరస్వామి దేవాలయంలో మార్కాపురం ఎమ్మెల్యే కుందురునాగార్జున రెడ్డి, ఆయన సతీమణి కల్పనారెడ్డితో కలిసి ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జిల్లెల. నాగరాజుశర్మ, రాఘవ శర్మ, రాముస్వాముల వేదమంత్రాలతో శాసనసభ్యులు దంపతుల చేతుల మీదుగా పాలాభిషేకం, నెయ్యి అభిషేకాలు, పూజలు చేయించారు. గంగాపార్వతి అమ్మవారి వద్ద కూడా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అభయాంజనేయస్వామికి ఆకుపూజ నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దేవస్థానానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు గ్రామ సర్పంచి దూదేకుల.పెద్దమస్తాన్, ఘన స్వాగతం పలికి ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దూదేకుల.పెద్ద మస్తాన్, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ శిరసనగండ్ల.సుబ్రహ్మణ్యాం, కోశాధికారి ఆమంచి.పిచ్చయ్యశాస్త్రి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బయ్యకు నివాళులర్పిస్తున్న కందుల నారాయణరెడ్డి

సుబ్బయ్య మృతికి పలువురు నివాళి

ప్రజాశక్తి - పొదిలి

పొదిలి మాజీ సర్పంచి స్వర్గీయ కాటూరి చిన్న నారాయణ స్వామి కుమారుడు, రిటైర్డ్ మార్కెటింగ్ శాఖ డీఈ కాటూరి వెంకట సుబ్బారావు అనారోగ్య కారణాల రీత్యా ఒంగోలులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించారు. ఆదివారం ఆయన స్వగృహంలో ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. సుబ్బయ్యకు నివాళులర్పించిన వారిలో మార్కాపురం మాజీఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, తెలుగుదేశం నాయకులు కాటూరి వెంకట నారాయణరావు, నారాయణ ప్రతాప్, విశ్రాంత ఇంజనీరు మాకినేని వెంకట రమణయ్య, వైసిపి రాష్ట్ర నాయకులు సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, జి శ్రీను, తదితరులున్నారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతో భారీగా అంతిమ యాత్ర నిర్వహించి సుబ్బయ్యకు కన్నీటి వీడ్కోలు పలికారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు

బస్సులు సరిపోక

లారీలు, ఆటోలను ఆశ్రయిస్తున్న భక్తులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మండలంతోపాటు వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలం వెళ్ళేందుకు దోర్నాల రావాల్సిందే. దీంతో వివిధ వాహనాలలో దోర్నాల చేరుకుంటున్న భక్తులు ఇక్కడి నుండి శ్రీశైలం వెళ్ళాలంటే రవాణా సదుపాయం సరిగా లేకపోవడంతో ఎక్కువ డబ్బులు పెట్టి ప్రైవేటు వాహనాలలో ప్రయాణం చేస్తున్నారు.దీంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌టిసి అధికారులు ప్రయాణికులు లేని సమయంలో ఖాళీ బస్సులను తిప్పుతారే కానీ ప్రయాణికులు వచ్చే సమయంలో బస్సులను ఏర్పాటు చేయకపోవవడం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు.

ఎంపికైన జట్టు

కబడ్డీ జట్టుకు పాకల విద్యార్థినీలు ఎంపిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

జగనన్న క్రీడా సంబరాలు - 2022, కొండపి నియోజకవర్గ స్థాయి మహిళల కబడ్డీ జట్టుకు పాకల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శివాజీ తెలిపారు. కొండపి నియోజకవర్గస్థాయి కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పురుషుల, మహిళల జట్ల ఎంపిక శింగరాయకొండ గవర్నమెంట్ హై స్కూల్‌లో నవంబర్ 19,20 తేదీలలో జరిగాయి. పాకల గ్రామానికి చెందిన .కె.నందిని, కె. విజయలక్ష్మి, కె.త్రిగుణ, సి.హెచ్. బ్లెస్సీ అమ్ములు. కబడ్డీలో తమ ప్రతిభను చూపి మహిళల కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజరత్తయ్య తెలిపారు. వీరు డిసెంబర్ మొదటి వారంలో ఒంగోలులోని మినీ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి కబడ్డీ మహిళల పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

సుఖ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

హాండ్స్ ఆఫ్ కంప్యాషన్ టిఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సుఖ వ్యాధులు, హెచ్‌ఐవిపై అవగాహన కార్యక్రమం యర్రగొండపాలెంలో నిర్వహించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి కళాకారులచే యర్రగొండపాలెం పట్టణంలోని పలు వీధులలో ప్రజలను చైతన్య పరిచే విధంగా సుఖ వ్యాధులు ఎయిడ్స్ నాటకాన్ని ప్రదర్శించారు. డిపిఎం రంగారావు నాయకత్వంలో ఎం ప్రసాద్ బాబు టీమ్ ఈ నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఓఆర్‌డబ్ల్యు పి తిరుమలయ్య, పీర్ ఎడ్యుకేటర్ మాబునీ, పి రత్నకుమారి, ఎస్ నిరీక్షణ, వై లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : హాండ్స్ అఫ్‌కంప్యాషన్ టిఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సుఖవ్యాధులు హెచ్‌ఐవిపై అవగాహన కార్యక్రమం దోర్నాలలో నిర్వహించారు.ఎయిడ్స్ అనేది అంటురోగం కాదని, అంటించుకునే రోగంఅని, ఈవ్యాధి నాలుగు విధాలుగా అంటుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ ఆఫ్ కంప్యాషన్ ఔట్ రిచ్ వర్కర్ పి.రేణుకదేవి, పి.తిరుమలయ్య, పిఇ కె. రాణి, వి.భవాని పాల్గొన్నారు.

చెరుకూరులో గడపగడపకూ..

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని చెరుకూరు గ్రామంలో ఆదివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండపి నియోజకవర్గ వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు హాజరై ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి రత్నజ్యోతి, తహశీల్దార్ శైలేంద్రనాద్, జడ్‌పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, వైసిపి మండల కన్వీనర్ పి.వెంకటేశ్వరరెడ్డి, మండల వైస్ ఎంపిపి అనుమల శివయ్య, మేకపాడు సర్పంచి కాటూరి రంగారావు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

సగర వంశస్తుల కార్తీక వనభోజనాలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణ సమీపంలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో సగర వంశస్తులు ఆదివారం కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సగర వంశస్తులు వారివారి కుటుంబాలతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొప్పుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా మాజీ కౌన్సిలర్, టిడిపి మార్కాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు మాట్లాడుతూ సగరవంశంలో ఎవరైనా ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటేవారికి చేయూతనందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసిసెల్ కార్యదర్శి పిల్లెబోయిన లక్ష్మినారాయణ, రిటైర్డ్ ప్రిన్సిపల్ యాసం బాలాశంకరయ్య, టిడిపి రాష్ట్ర బిసి సాధికార సమితి సభ్యుడు మట్టం వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా సగర సంఘము అధ్యక్షుడు జూటూరి శ్రీనివాసులు, టిడిపి బిసి సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మల్లికార్జున పాల్గొన్నారు.

ప్రజాశక్తి

సోమవారం 21 నవంబర్ 2022

మొక్కలు సరఫరా చేసిన ఎన్నారైకి సత్కారం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు జడ్పిటిసి కార్యాలయం ఆవరణలో దుద్దుకూరు గ్రామ పెద్దలు రాయిని సుబ్బరామయ్య, తండ్రి రాయిని తిరుపతి రాయుడులను మండలం పక్షాన సత్కరించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయ సిబ్బందితో కలిసి ఇంకొల్లు మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో మొక్కల నాటడం కార్యక్రమంలో అభివృద్ధికి కృషి చేసిన ఎన్ఆర్ఐ రాయిని సుబ్బరామయ్యను సహకరించిన తండ్రి తిరుపతిరాయుడును సన్మానించి అభినందించారు. సన్మాన కార్యక్రమంలో జడ్పిటిసి భవనం శ్రీలక్ష్మి, మండలాభివృద్ధి అధికారి సిహెచ్ కృష్ణ, ఎంపీటీసీ సభ్యులు షేక్ ఆయేషాబుడే, ఏపీఓ స్వర్ణ రేణుక, వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుంటూరు శ్రీనివాసరావు, మండలంలోని ఫీల్డ్ ఆఫీసర్లు, సీసీలు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ సమేతంగా హాజరుకావాలి

ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు

ప్రజాశక్తి-టంగుటూరు

కొండపి నియోజకవర్గ పరిధిలోని బీసీలందరూ సోమవారం నిర్వహించబోయే వనభోజనాలకు కుటుంబాల సమేతంగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు పిలుపునిచ్చారు. ఆదివారం టంగుటూరులో ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా స్థానిక అనంతవరం రోడ్డులోని ఉన్నం వారి కుంట వద్దనున్న ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో బీసీల వనభోజనాల కార్యక్రమం జరుగుతుందన్నారు. కొండపి నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యే వనభోజనాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు దేవూరి రమణయ్య (ల్యాబ్) తన్నీరు వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బుక్‌లెట్‌ను అందజేస్తున్న రావి రామనాథంబాబు

దుద్దుకూరులో గడప గడపకూ ..

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి రావి రామనాథం బాబు అన్నారు. ఇంకొల్లు మండలం దుద్దుకూరు గ్రామంలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారికి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి స్పందన నేడు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తహశీల్దార్ రవీంద్రా రెడ్డి

స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనంలో ఈ నెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయిలో స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ రవీంద్ర రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ ప్రత్యేక స్పందన కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అధ్యక్షత జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు స్పందనలో పాల్గొంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని యర్రగొండపాలెం మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ దృష్టికి తీసుకొచ్చి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

ప్రజాపోరాటాలకు సిద్ధం కావాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం రమేష్

ప్రజాశక్తి-పామూరు

మాట్లాడుతున్న ఎం రమేష్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు అధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు ప్రకాశంజిల్లా అధ్యక్షుడు ఎం. రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియు అనుబంధ సంఘాల విస్తృత సమావేశం షేక్ మస్తాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నరేంద్రమోడీ పరిపాలనలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ప్రమాదం వచ్చిందని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై అధిక భారాలు మోపారని, పేదవాడు ఇల్లు కట్టుకునే శక్తి కోల్పోయాడని, సిమెంటు, ఇసుక, ఇనుము రేట్లు ఆకాశాన్ని అంటుకున్నాయన్నారు. కార్మిక చట్టాల సవరణను సమాన పనికి సమాన వేతనం కార్మిక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసి కార్మిక ప్రమాద బీమా ఇఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి కార్మికుడి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తు పోరాటాలు రూపొందించడానికి సంఘ నిర్మాణాన్ని పటిష్ట పరుచుకొని నూతన కమిటీలు ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఎఫ్ సి శ్రీను, భోజనం కార్మికుల రాజ్యలక్ష్మి, విఆర్ఎ సంఘం నాయకులు షేక్ మస్తాన్, పిచ్చిరెడ్డి, కాశీం సాహెబ్, నారాయణ, కరిముల్లా, కే మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలకు కేంద్రం తూట్లు

ప్రజాశక్తి-వెలిగండ్ల

మాట్లాడుతున్న రాయళ్ళ మాలకొండయ్య

లేబర్ కోడ్స్ కార్మికులపై దాడి అనే అంశంపై ఆదివారం స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల రిసోర్స్‌పర్సన్ రాయల మాల కొండయ్య మాట్లాడుతూ గతంలో ఉన్న చట్టాలను తూట్లు పొడుస్తూ 29 కార్మిక చట్టాల్లో కార్మికులకు అనుకూలంగా ఉన్న అంశాలను తొలగించారని, దీనినే నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించారని, దీనివలన కార్మి కుల హక్కులు కుదించుకు పోతున్నాయన్నారు. 1926లో ట్రేడ్ యూనియన్ చట్టం కార్మిక పోరాట ఫలితంగా సాధించుకున్నారని, కీలక రంగాలన్నీ సోషలిస్టు దేశాల సహాయంతో ప్రభుత్వ రంగంలో వెలిశాయని, స్వయం సమృద్ధిని సాధించాయని ప్రతి చట్టం వెనుక ఒక పోరాటం ఉందని ప్రతి చట్టాన్ని కార్మిక వర్గం పోరాడే సాధించు కుందని ,సరళీకరణ విధానాల కారణంగా పెట్టుబడిదారీ వ్యవస్థ వచ్చిందని దాని ఫలితంగా కార్మిక హక్కులు చట్టాలపై దాడి జరుగుతుందని, కార్మికుల ఏ చట్టాలు లేనప్పుడే పోరాడీ అనేక కార్మిక చట్టాలు సాధించు కున్నాయని ఈ చట్టాలన్నింటినీ నాశనం చేయాలని కార్పొరేట్లు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయని, అందుకనే రాబోయే రోజుల్లో ఒక పథకం ప్రకారం పని చేయాలని కార్మికులందరినీ మనం ఐక్యం చేయగలిగితే వారు ఏమి చేయలేరని, కార్మికులం దరినీ ఐక్యం చేసే ఎత్తుగడలను మనం అవలంబించాలని చట్టాలు మార్చినంత మాత్రాన కార్మికులు భయపడకుండా తమ పోరాటాలను కొనసాగిం చాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర రత్తమ్మ, కొటికల వరలక్ష్మి, పి.అన్నపూర్ణ, కె.విశ్రాంతమ్మ, కె.కరుణమ్మ, రాయల రమాదేవి, వి.మరియమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

సన్సద్ ఆదర్శ గ్రామ యోజన పథకంలో దుద్దుకూరు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండలంలోని దుద్దుకూరు గ్రామ పంచాయతీని సన్సద్ ఆదర్శ గ్రామ యోజన పథకంలో చేర్చేందుకు, గ్రామంలో నాబార్డు నిధులతో పరభూముల నుంచి మద్దిరాల వాగు వరకు యారకాలువ, వాటర్ షెడ్/చెక్ డ్యాముల ఏర్పాటుకు అంచనాలు రూపొందించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి, స్టీల్ శాఖామాత్యులు ఫగ్గన్‌సింగ్ కులస్తే జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. జియోస్మార్ ఇండియా-2022లో భూమి-ఆస్తి యాజమాన్యం సదస్సులో భాగంగా ఆయన హైదరాబాదు వచ్చిన సందర్భంగా దుద్దుకూరులో పలు అభివృద్ధి పనుల మంజూరుకు మార్స్ ట్రస్ట్ చైర్మన్ మన్నె శ్రీనివాసరావు విజ్ఞప్తి మేరకు ఆయా పనులకు ఆదేశాలు పంపినట్లు మన్నె శ్రీనివాసరావు తెలిపారు. దీంతో కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి పథకాలను కూడా గ్రామానికి ఉపయోగించుకోవటం ద్వారా గ్రామాభివృద్ధి సాధనకు మార్గం సుగమం అవుతుందని మార్స్ ట్రస్ట్ చైర్మన్ మన్నె శ్రీనివాసరావు వివరించారు.

ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-మార్కాపురం

గ్రంథాలయంలో 55వ జాతీయ వార్షికోత్సవాల ముగింపు సభలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ పాల్గొని వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి మల్లిక్, ఎంపిపి పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, ఎంపిడిఒ టి.చందన, విద్యావేత్త డాక్టర్ వీరారెడ్డి, వివేకానంద విద్యాపీఠంహెచ్ఎం. రామకోటయ్య, స్వచ్ఛంద సేవా సమితి కార్యర్త కె.విజయలక్ష్మి గ్రంథ పాలకుడు డి.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు. **వెలిగండ్ల :**స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను ఆదివారం వారము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, ఎంపిటిసి చిలకల వెంకటేశ్వరరెడ్డి, గ్రామసర్పంచి తాతపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు. **దరిశి :** స్థానిక శ్రీ ప్రశాంతి హైస్కూల్‌లో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు ఎ. నాగఅనిత, మాధవి, స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తర్లుపాడు : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయంలో ఆదివారం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తహశీల్దార్ ఎం.రామయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కొలగట్ల నారాయణరెడ్డి, జి.సుబ్బారావు, ఉపాధ్యాయులు పి.కోటిమోహన్, వక్ఫ్‌బోర్డు సభ్యుడు షేక్ అక్బర్‌ఆలీ,గ్రంథపాలకుడు ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** స్థానిక గ్రంథాలయంలో 55వ జాతీయ వార్షికోత్సవాల ముగింపు వేడుకలు గ్రంథపాలకుడు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచి చిత్తూరి హారిక, గంటవానిపల్లె సర్పంచి యక్కంటి రమాదేవి, వెంకటేశ్వర్రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, పాల్గొన్నారు. **ఇంకొల్లు రూరల్**: 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఇంకొల్లు మండలంలోని పావులూరు, వంకాయలపాడులో ముగిశాయి. ఈ సందర్భంగా పావులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకుబహుమతులు అందజేశారు.

సమస్య పరిష్కరించాలని ఎంపీకి వినతి

ప్రజాశక్తి - దొనకొండ

ఈనెల 22న దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ పర్యటన సందర్భంగా తమసమస్యలను పరిష్కరించాలని కోరుతూ దొనకొండ గ్రామస్తులు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలిసి ఆదివారం వినతిపత్రం అందజేశారు. రైల్వే మేనేజర్‌ను కలిసి తమ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు ఎంపిని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి 22వ తేది గ్రామస్తులందరూ కలిసి తమ సమస్యను రైల్వే మేనేజర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీని కలిసిన వారిలో ఎంపిపి ఉషామురళీతో పాటు మల్లెల రామిరెడ్డి, దగ్గుల తిరుపతిరెడ్డి, మాడిశెట్టి రమేష్, షేక్.మజీద్. బుక్కారపు జయరావు, తదితరులున్నారు.

రోటరీ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-చీమకుర్తి

సేవారంగంలో చీమకుర్తి రోటరీక్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమని రోటరీ గవర్నర్ తాళ్ళరాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోటరీ గవర్నర్ పర్యటన సందర్భంగా మండలంలోని 70 పాఠశాలలకు రోటరీ సభ్యుడు శిద్దాసురేష్ కుమార్ సహకారంతో ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందజేశారు. రోటరీ సభ్యుడు పువ్వాడ స్వామి సహకారంతో ప్రభుత్వ వైద్యశాలకు నాలుగు ఫ్యాన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ వైస్ గవర్నర్ జి సాంబ శివరావు, వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి రఘుకిరణ్, శిద్దాసురేష్ కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గొల్లపూడి కోటేశ్వరరావు చౌదరి, తిరుపతిరెడ్డి, రోటరీ సీనియర్ నాయకులు పిఎస్ మూర్తి, మన్నంనాగరాజు పాల్గొన్నారు.

పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-వెలిగండ్ల

అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు నిర్మించుకోవాలన్నదే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జడ్పిటిసి తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జగనన్న కాలనీలకు పొజిషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన కాలనీలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ తాతపూడి సుకుమార్, ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, తాతపూడి దేవసహాయం, సర్పంచ్ తాతపూడి సురేష్‌బాబు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

దిశ యాప్‌తో రక్ష : ఎస్‌ఐ

ప్రజాశక్తి-టంగుటూరు

దిశా యాప్ విద్యార్థినిలకు, గృహిణులకు రక్షణ కవచంగా ఉంటుందని ఎస్ఐ రజియా సుల్తానా అన్నారు. ఆదివారం స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో దిశాయాప్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రజియాసుల్తానా మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని వారి మొబైల్‌ఫోన్‌లలో దిశాయాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో ఎలా ఈ యాప్‌ను ఉపయోగించాలో వారికి తెలియజేశారు. అనంతరం విద్యార్థినులందరి సెల్ ఫోన్స్‌లో దిశాయాప్‌ను డౌన్ లోడ్ చేయించారు. ఈ కార్య క్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ జీవీకే మూర్తి, అడ్మిషన్ డైరెక్టర్ ఆర్ వీరాంజనేయులు, ఏఓ ఎం రమణబాబు, డబ్ల్యూఈసీ కన్వీనర్ ఎస్ వైష్ణవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు, రేపు మాగుంట పర్యటన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి నేడు, రేపు పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈరోజు ఉదయం 10 గంటలకు ఒంగోలు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు స్థానిక కార్యక్రమాలకు హాజరవుతారు. సాయంత్రం 5 గంటలకు ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొంటారు. 6.30 గంటలకు ఒంగోలు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. రేపు ఉదయం 10 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలకు హాజరవుతారు. మధ్యాహ్నం 3 గంటలకు దర్శి నియోజకవర్గంలో, దొనకొండ మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. రాత్రి 7 గంటలకు ఒంగోలు కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

ముగిసిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-అద్దంకి

దేశ రాజకీయాల్లో చరిత్ర, దేశంలో తెలుగువారి సత్తా చాటిన వ్యక్తి ఎన్టీఆర్ అని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ గుర్తు చేశారు. ఎన్టీఆర్ కళాపరిషత్, నందమూరి కళాపరిషత్ ఆధ్వర్యంలో అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ముగింపు వేడుకకు ముఖ్యఅతిథులుగా శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, మాజీ శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వరరావు హాజరై.. బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ 22 సంవత్సరాల నుండి నిర్విరామంగా అన్నగారి పేరుమీద కార్యక్రమాలు జరుపడం సామాన్యమైన విషయం కాదని, ఈ సందర్భంగా ఈదర హరిబాబు, మన్నం త్రిమూర్తులును ప్రత్యేకంగా అభినందించారు.

బలరాంను సత్కరిస్తున్న దృశ్యం

కవయిత్రి మొల్లమాంబ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-చీరాల

స్థానిక గడియారం స్తంభం సెంటర్లో కవయిత్రి మొల్లమాంబ విగ్రహావిష్కరణ మహోత్సవం చీరాల నియోజకవర్గ కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, సిఐడి ఎస్పీ కెజివి సరిత, గౌరవ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ కుమ్మర, ఆంధ్రప్రదేశ్ శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండెపూడి పురుషోత్తం, చీరాల వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు హాజరయ్యారు. కవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, చీరాల మున్సిపల్ కమిషనర్ ఏసయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు, చీరాల నియోజకవర్గ శాలివాహన సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ అనంతరం, చీరాల నియోజకవర్గ శాలివాహన సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే

మోటార్లకు మీటర్లు బిగించొద్దు

- రైతాంగానికి ఆరు తడి పంటలకు సరిపడా నీటినందించాలి
- అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి, సంతమాగులూరు

రైతుల్ని ఆదుకొని వ్యవసాయరంగ సంక్షోభాన్ని నివారించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం ఆపేయాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేశారు. పంటలకు మద్దతు ధర అందించాలన్నారు. ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంతమాగులూరు మండలం, అద్దంకి బ్రాంచ్ కెనాల్‌పై రైతులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతాంగానికి ఆరు తడి పంటలకు సరిపడా నీటినందించాలని డిమాండ్ చేశారు. నీటికాలువల నిర్వహణలో ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందన్నారు. ఆరుతడి భూములు నీరందక బీటలు వారుతున్నా.. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఎన్నడూ లేని విధంగా నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాలు పూర్తిగా నిండి నీరు సముద్రం పాలవుతున్నా.. రైతులకు నీళ్ల అందించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. మూడున్నరేళ్లలో ప్రకతి వైపరీత్యాలతో 50 లక్షల ఎకరాలపైగా పంట నష్టం ఏర్పడితే ఒక్క రైతును కూడా ప్రభుత్వం పూర్తిగా ఆదుకోలేదని గుర్తుచేశారు. ఆత్మహత్య చేసుకున్న ఒక్కో రైతు కుటుంబానికి రూ.7 లక్షలు ఇస్తామని మాటల్లో చెప్పడం తప్ప చేతల్లో ఎక్కడా ఇవ్వలేదన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి జలవనరుల శాఖ ఇంజనీర్ మురళీధర్‌రెడ్డితో చరవాణిలో మాట్లాడారు. 18/0 మైలు వద్ద 1000 క్యూసెక్కుల నీటి పరిమాణం తగ్గకుండా ఉండేలా చూసి పంటలు ఎండకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, తెలుగు రైతు నాయకులు, తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

విస్తరిస్తున్న హిందూత్వ సవాళ్లు: సిపిఎం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

భారతదేశంలో హిందూత్వ సవాళ్లు అనేక రంగాల్లో విస్తరిస్తున్నాయని, హిందుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అభ్యుదయకరమైన సమాజం వైపు నడిచే విధంగా చూడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి కోరారు. ఆ పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో నాయకత్వ శిక్షణా తరగతులు ఆదివారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగాయి. కార్యక్రమంలో ఆంజనేయులు, కొండారెడ్డి క్లాసులు బోధించారు. విద్యారంగంలో ప్రధానంగా హిందుత్వం పెరుగుతోందని తెలిపారు. మనువాద సిద్ధాంతాన్ని అన్ని రకాల రాజ్యాంగ వ్యవస్థల్లోకి బిజెపి చొప్పిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపై బిజెపి విధానాలను రుద్దుతున్నారని వివరించారు. హిందుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ విధానాల అమలు కోసం కార్యకర్తలు పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 22న ఉదయం 10 గంటలకు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, వీరాస్వామి, తంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పూనాటి ఆంజనేయులు

వెంకట్రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

వెంకట్రావు కుటుంబానికి అండగా ఉంటా..

ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

శింగరాజు వెంకట్రావు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. కీర్తిశేషులు వైసిపి నగర అధ్యక్షులు శింగరాజు వెంకట్రావు సంతాప సభ ఆదివారం బండ్లమిట్టలోని నగర పార్టీ కార్యాలయం వద్ద జరిగింది. కార్యక్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొని.. వెంకట్రావు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వర్ధంతి సభలో మాట్లాడుతూ వెంకట్రావు మరణం పార్టీకి, తనకు ఎంతో తీరని లోటని చెప్పారు. ఆయన కుటుంబానికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, వైసిపి యువ నాయకులు బాలినేని ప్రణీత్‌రెడ్డి, పార్టీ నాయకులు కుప్పం ప్రసాద్, కాకుమాను రాజశేఖర్, కొమ్మూరి కనకారావు, కటారి శంకర్, కొటారి రామచంద్రరరావు, కసుకుర్తి ఆదెన్న, గంటా రాము పాల్గొన్నారు.

కంటి వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ మానస

300 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం

మండల పరిధిలోని ఆర్య హెల్త్ సొసైటీ, ఖాజీపాలెం ఆధ్వర్యంలో ఆర్య హాస్పిటల్‌లో ఆదివారం ఒంగోలుకు చెందిన సర్వ నేత్రాలయ రెటీనా హాస్పిటల్, సర్వ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ వారు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి, రెటీనా స్పెషలిస్ట్ డాక్టర్ మానస పెనుమెచ్చ, గ్యాస్ట్రో, లివర్ వైద్యనిపుణులు డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులు, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస రాజు వైద్యసేవలందించారు. ఈ శిబిరంలో మొత్తం 300 మంది వైద్య పరీక్షలు చేసి.. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అంజిరెడ్డి, ఇన్‌ఛార్జి సుబ్బరాజు పాల్గొన్నారు.

పంచాయతీలు ఆర్థికంగా బలపడేలా చర్యలు

- నూరు శాతం పన్నులు వసూలు చేసి అభివృద్ధి..
- ఎన్నికలు జరగని పంచాయతీకి నిలిచిన ఆర్థిక సంఘం నిధులు
- జిల్లా పంచాయతీ అధికారి రమేష్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల ఆర్థిక వనరులను గుర్తించి.. స్వయం సమృద్ధి సాధించేలా చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామాల్లో పారిశుధ్యం, పచ్చదనం పెంపునకు తగిన కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి రమేష్ తెలిపారు. పంచాయతీలు ఆర్థికంగా బలపడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని పంచాయతీల పాలన, అమలు జరుగుతున్న కార్యక్రమాల గురించి 'ప్రజాశక్తి' ముఖాముఖిలో ఆయన వివరించారు.

జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమం అమలులో భాగంగా జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరణ కోసం రిక్షాలు, గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్ మిత్రల ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నాం. పన్నుల వసూళ్ళను నూరు శాతం జరిపి పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నాం..

పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు

గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థికసంఘం నిధులు ఇటీవల విడుదలయ్యాయి. గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరిగిన వాటికే నిధులు విడుదలయ్యాయి. బాపట్ల జిల్లాలో 35 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగని కారణంగా ఆర్థిక సంఘం రెండో విడత నిధులు నిలిచిపోయాయి. ఎన్నికలు నిలిచిపోయినందున త్వరితంగా సమస్య పరిష్కరించి.. అన్ని పంచాయతీలకూ ఎన్నికలు జరిగేలా చూస్తాం. ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో రహదార్లు, మురుగుకాలువల నిర్మాణం, పారిశుధ్య పనుల అమలు కార్యక్రమాలు చేపట్టాం.

సిబ్బంది కొరతను అధిగమిస్తాం..

జిల్లాలోని పలు పంచాయతీల్లో సిబ్బంది కొరతను అధిగమించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. ప్రధానంగా గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు, స్వీపర్ల కొరత ఉంది. కాంట్రాక్ట్ పద్ధతిపై కార్మికుల నియామకాలు జరిపి పంచాయతీల్లో పనులు చేపడుతున్నాం. జిల్లాలోని పలు పంచాయతీల్లో 267 పోస్టులు ఉండగా వాటిలో 64 ఖాళీలు ఉన్నాయి. వీటిని భర్తీ చేయాల్సి ఉంది.

ముఖాముఖి

చెత్త నుంచి సంపద కేంద్రాలు

జిల్లాలోని పంచాయతీల్లో స్వచ్ఛతా కార్యక్రమాల అమలులో భాగంగా నివాసాల నుంచి తడి చెత్త, పొడి చెత్త, హానికారక చెత్తను వేర్వేరుగా సేకరించేందు కోసం ఇంటింటికీ మూడు బుట్టలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాం. గ్రీన్ అంబాసిడర్ల ద్వారా ఇళ్ల నుంచి రోజువారీగా చెత్త సేకరించి గ్రామం వెలుపల నిర్మించిన చెత్త సేకరణ కేంద్రాలకు తరలించే చర్యలు చేపట్టాం. ఈ కేంద్రాలలో తడి,పొడి చెత్తను వేరు చేసి.. తడి చెత్త ద్వారా ఎరువుల తయారీ కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన తొట్టెల్లో తడి చెత్తను ఉంచి వాన పాముల ద్వారా వర్మి కంపోస్టు తయారీకి చర్యలు చేపట్టాం. పొడి చెత్తలో వచ్చే ప్లాస్టిక్ బాటిల్స్, పేపర్లు, ఇతర పొడి వ్యర్థాలు, వర్మికంపోస్టు అమ్మకాల ద్వారా గ్రామ పంచాయతీలకు కొంత ఆదాయం సమకూరే చర్యల కోసం చెత్త నుంచి సంపద కేంద్రాలకు రూపకల్పన జరిగింది. జిల్లాలోని కొన్ని పంచాయతీల్లో ఈ కేంద్రాల నిర్మాణం పూర్తి కాగా మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛతా కార్యక్రమాల అమలు గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు కూడా చెత్తను తడి, పొడిగా వేరు చేసి ఇవ్వాల్సి ఉంది.

గృహ నిర్మాణ పథకం గొప్ప వరం: తహశీల్దార్

ప్రజాశక్తి-నిజాంపట్నం

నిరుపేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) గృహ నిర్మాణ పథకం గొప్ప వరమని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎమ్ శిరీష తెలిపారు. మండలంలోని పల్లపట్ల గ్రామంలో సర్పంచ్ గంగుల వెంకట రత్న ప్రసాద్ అధ్యక్షతన ఆదివారం తహశీల్దార్‌తో పాటు గృహ నిర్మాణ శాఖ ఏఇ లక్ష్మీనారాయణ లబ్ధిదారులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డీ ఊహారాణి, పి.బసవపున్నయ్య, ఏపిఎం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.